క్లుప్తంగా

నేటి నుంచి అమరావతి-1లో గడప గడపకు మన ప్రభుత్వం

అమరావతి: పెదకూరపాడు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈనెల 05,06,07 తేదీల్లో మండల కేంద్రమైన అమరావతి-1 సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మాధురి తెలిపారు. బుధవారం ఆమె కార్యక్రమ వివరాలను తెలియచేస్తూ సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు నంబూరు శంకరరావుతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొంటారన్నారు.

టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా అలపర్తి భాస్కరరావు



నకరికల్లు: బీఎస్ఎన్ఎల్‌గా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న టెలికం సంస్థలో టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా నకరికల్లు మండలం చాగల్లు గ్రామానికి చెందిన అలపర్తి భాస్కరరావు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ ఏడీజీ ఎస్‌కె.బాలయాన్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా అలపర్తి భాస్కరరావు బుధవారం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో తను చేస్తున్న సేవలను గుర్తించి టెలికం అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా నియమించడంలో సహకరించిన రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డిలకు కృత/ తలు తెలిపారు.

మాజీ ఎంపీపీ శివకుమారికి ఘన నివాళి

రాజుపాలెం: మండలంలోని కోటనెమలిపురిలో మాజీ ఎంపీపీ బాసు శివకుమారి 15వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలో మృతి చిహ్నంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా శివకుమారి భర్త వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు కొబ్బరికాయలు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శివకుమారి ఎంపీపీగా చేసిన కాలంలో మండలంలో చేసిన అభివృద్ధి పనుల గురించి పలువురు నాయకులు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, ఎంపీపీ చిన్నపరెడ్డి పద్మవెంకటేశ్వరరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సర్పంచ్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నకరికల్లు జెడ్పీటీసీ జూనెబోయిన హరీస్ తదితరులు ఉన్నారు.

గణిత క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపవిద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో తయారు చేయబడిన గణిత క్యాలెండర్‌ను సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. కేలండర్ ను గణితాంశాలను చేర్చి వినూత్నంగా రూపొందించారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఏ.తిరుమలేష్, గణిత ఫోరం సభ్యులు పెద్దింటివెంకటకోటేశ్వరరావు, ఎం.నరేంద్రకుమార్, కె.వి.వి.కిషోర్, పడవలపెరుమాళ్ళు, భవనంసుబ్బారెడ్డి, గడ్డంవాసుదేవరామనాథ్, శామ్యూల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ఆరుద్ర మహోత్సవం

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): పట్టణంలోని అచ్చంపేటరోడ్‌లో గల శ్రీదుర్గా అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 5వ తేదీన ఆరుద్ర మహోత్సవం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి బుధవారం తెలిపారు. రాత్రి 10గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం 6వ తేదీన ఉదయం స్వామి వారి తీర్థప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. న్యూకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ..

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని వేముల దివ్య (9వ తరగతి) అండర్-14 విభాగంలో జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత పొందినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ) ఆర్.రాధాకృష్ణమూర్తి బుధవారం తెలిపారు. పీడీ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 29 నుంచి 30 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో స్కూల్ గేమ్స్ పోటీల విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో వేముల దివ్య ఎంపికైనట్లు చెప్పారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వేముల దివ్యను పేరెంట్ కమిటీ చైర్మన్ ముట్లూరి ప్రసాదు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బీవీ నాగేశ్వరరావు, అబ్దుల్లా, నిర్మల, శ్రీకాంత్ అభినందించారు.

నూతన పింఛన్ల పంపిణీ



కొత్త పింఛన్ల పంపిణీ చేస్తున్న పార్టీ నేతలు, అధికారులు

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిందని, కేవలం ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకే కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ చెప్పారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పింఛన్‌సాయాన్ని పెంచారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. గత ప్రభుత్వ పాలనకు, ఇప్పటి పాలనను ప్రజలు పోల్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చల్లంచర్లసాంబశివరావు, నాగూర్‌మీరాన్, అచ్యుతశివప్రసాదు, కోటేశ్వరనాయక్, మున్సిపల్ కమీషనర్ షమ్మీ, కోఆప్షన్‌మెంబర్ మౌలాలి, తుమ్మలవెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే నూనత పింఛన్ల పంపిణీ

క్రోసూరు: మండలంలో నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లు 273 మందికి గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేతుల మీదగా అందచేస్తారని ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య బుధవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన లబ్ధిదారులకు పెన్షనను పంపిణీ చేస్తారని తెలియచేశారు.

నేడు అచ్చంపేటలో పింఛన్ల పంపిణీ

అచ్చంపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేసేందుకు గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరు కానున్నట్లు ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్యలు బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలో 320 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన పెన్షనను ఒక్కొక్కరికి రూ.2750 చొప్పున పంపిణీ చేస్తారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావలసినదిగా వారు కోరారు.



పింఛన్ల పంపిణీలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పార్టీ నేతలు

నకరికల్లులో...

నకరికల్లు: ఇచ్చినమాటకు కట్టుబడి నూటికి నూరు శాతం హామీలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకరికల్లు మండలంలోని 370 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని అన్నారు. ఇప్పటికే పెన్షన్ల రూపంలో 8,988 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్‌లతో 9,358 మందికి ప్రతినెలా రూ.2.58 కోట్లు పెన్షన్ల రూపంలో నకరికల్లు మండలంలో అందజేస్తున్నట్లు తెలిపారు. జగనన్న చేయూత, ఆసరా, పావలావడ్డీ, రుణమాఫీ ఇలా ప్రతిపథకం లబ్ధిదారుల ఖాతాలోకి జమచేస్తున్న పారదర్శక పరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు. అనంతరం వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్‌లను విడుదల చేసి రూ. 2,750ల పింఛన్‌ను కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేచారవు అనురాధ, జెడ్పీటీసి సభ్యుడు జూనెబోయిన హరీష్, సర్పంచ్ పరసా అంజమ్మ, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీబాషా, ఎంపీటీసి సభ్యులు బైరెడ్డి ధనలక్ష్మి, షేక్.హుస్సేన్‌బిసలీల్, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసి సభ్యులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి



ఉపవిద్యాశాఖాధికారిని సన్మానిస్తున్న సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఉపాధ్యాయులు

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): విద్యార్థులు విలువలతో కూడిన విద్యనభ్యసించాలని సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు చెప్పారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే క్రమశిక్షణతో పాటుగా ఉన్నత విద్యనభ్యసించాలన్నారు. పదవతరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణతా శాతం నమోదు కావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉప విద్యాశాఖాధికారిని సన్మానించారు. కార్యక్రమంలో గుంటూరు విభాగ్ కార్యదర్శి అబ్బూరిసత్యనారాయణ, పల్నాడు జిల్లా కార్యదర్శి కట్టాశంకర్రావు, పాఠశాల కార్యదర్శి డోకిననాగేశ్వరరావు, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.మధుచంద్రిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

150 మందికి కంటి పరీక్షలు



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, ట్రస్ట్ సభ్యులు

అచ్చంపేట: స్థానిక ఎస్సీ కాలనీలోని లూథరన్ చర్చి వద్ద విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 150 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. శిబిరాన్ని ఎస్ఐ కె.పాల్‌రవీంద్ర బుధవారం ప్రారంభించారు. ముందుగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దివంగత సందెపోగు సత్యం చిత్రపటానికి ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సామాజిక తత్వవేత్త డెన్నీస్ రాయ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సర్వేంద్రియానాం..నయనం ప్రధానం.. అన్న సూక్తి మేరకు అవయవాల్లో ప్రధానమైన కంటికి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ వైద్యులచే 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 30 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సందెపోగు లక్ష్మణబాబు, లీడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, షేక్ కరిముల్లా, మాదిపాడు శ్రీనివాసరావు, సందెపోగు సంసోను పాల్గొన్నారు.

పనివేళల్లో రైతుభరోసా కేంద్రాలు తెరవకుంటే కఠిన చర్యలు



వ్యవసాయ సహాయకులకు సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

నకరికల్లు: రబీసీజన్‌కు సంబంధించిన ఈ-కేవైసి, ఈ-పంటనమోదు సకాలంలో పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని వ్యవసాయ సహాయకులకు, ఉద్యానవన సహాయకులకు బుధవారం నకరికల్లులో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసాకేంద్రాలు పనివేళల్లో తెరిచి ఉండకపోతే సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల వద్దకు వెళ్లి సాగులో యాజమాన్యపద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పిడుగురాళ్ళ వ్యవసాయ సహాయసంచాలకులు బి.శ్రీకృష్ణదేవరాయలు, మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన నోడల్ టీం



అందుకూరు ఎంపీయూపీ పాఠశాలలో నోడల్ టీం

క్రోసూరు: మండలంలోని అందుకూరు గ్రామంలోని పాఠశాలలు, బాలెమర్రు గ్రామంలోని పాఠశాలలను బుధవారం నోడల్ టీం సందర్శించింది. నోడల్‌టీం సభ్యులైన ఎంఈఓ ఏసురత్నం, ఊటుకూరు జెడ్పీ హెచ్‌ఎం ప్రభాకరరావు, అందుకూరు ఎంపీయూపి పాఠశాల హెచ్‌ఎం ఏకేరాజు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. అందుకూరులోని ఎంపీపీ, ఎంపీయూపి, బాలెమర్రు రెండు ఎంపీపీ పాఠశాలలను సందర్శించారు. నోడల్ టీం విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న అర్ధమాసపు పరీక్షల తీరుతెన్నులు, మధ్యాహ్నభోజన తీరుతెన్నులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, నాడు, నేడు పనులు, పాఠశాలల రికార్డులను పరిశీలించారు. పాఠశాలల పనితీరు బాగున్నట్లు సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో వరల్డ్ బ్రెయిలీ దినోత్సవం



ముప్పాళ్ళ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం వేడుకలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పార్వతి పాల్గొని బ్రెయిలీ లిపి గురించి విద్యార్థులకు వివరించారు. అంధుల కళ్ళలో వెలుగులు నింపిన ప్రదాత అని ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయుడు సురేష్, పి.అర్జున్, ఎల్.శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మూగజీవాలకు ప్రాణదానం

- డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ
- 1962కు ఫోన్‌చేసిన అరగంటలోపే వైద్యసేవలు



గేదెకు కాన్పు చేసిన డాక్టర్ సోహెల్, వెటర్నరీ అసిస్టెంట్ మహేష్, పైలెట్ షరీఫ్‌ల బృందం

నకరికల్లు: మూగజీవాలకు ప్రాణదానం చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవలు తమకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉన్నాయని పలువురు పాడిరైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నకరికల్లు మండలం చాగల్లు గ్రామానికి చెందిన రైతు నలబోతు వెంకటేశ్వర్లుకు చెందిన పాడి గేదె పురిటినొప్పులతో బాధపడుతుండగా 1962కు రైతు బుధవారం ఫోన్‌ద్వారా సమాచారం అందించాడు. రైతు ఫోన్‌చేసిన 30 నిమిషాల వ్యవధిలోనే డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనం గ్రామానికి చేరుకుంది. డాక్టర్ షేక్.సోహెల్, వెటర్నరీ అసిస్టెంట్ సీహెచ్.మహేష్, పైలెట్ షేక్.షరీఫ్‌ల బృందం గేదెకు సత్వర వైద్యసేవలు అందించారు. క్షేమంగా కాన్పు చేశారు. అప్పటివరకు ఎంతో ఉత్కంఠగా ఉన్న రైతులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్.సోహెల్ మాట్లాడుతూ కష్టతరమైన కాన్పు అయినప్పటికీ మందులు వాహనంలోనే అందుబాటులో ఉండడంతో క్షేమంగా వైద్యం చేసి కాపాడగలిగామని తెలిపారు. రైతులు 1962కు ఫోన్ చేస్తే ఉచితంగా తమ ఇంటి వద్దకే వచ్చి పాడిగేదెలకు, మూగజీవాలకు ఉచిత వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుకుపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్



ఇరుకుపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం బుధవారం జరిగింది. పీహెచ్‌సీ వైద్యులు వి.సూర్యప్రకాశరావు, జయకృష్ణలు పాల్గొని 52 మందికి వైద్య సేవలందించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, బీపీ, షుగర్‌పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇళ్ళకు వెళ్లి వారికి వైద్యసేవలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ల ఏ.పీటర్‌డానియేన్, ఎమ్ఎల్‌హెచ్‌పీ కమల, ఏఎన్ఎమ్ శాంతకుమారి, డీఈఓ రవితేజ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్సిటీ ఖోఖో జట్టుకు కృష్ణవేణి విద్యార్థులు

నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల ఖోఖో జట్టుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు ఈదర ఆదిబాబు బుధవారం తెలిపారు. వర్సిటీలో ఈనెల 2, 3 తేదీలలో నిర్వహించిన వర్సిటీ జట్టు ఎంపిక పోటీలలో తమ విద్యార్థులు సి.హెచ్.హేమంత్, ఏ.అశోక్‌లు ప్రతిభ కనపరచి జట్టులో స్థానం సాధించారని వివరించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలలో ఏఎ

గ్రామసమాఖ్య ప్రతినిధులకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న గ్రామసమాఖ్య ప్రతినిధులతో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలూనాయక్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి

నకరికల్లు: గ్రామసమాఖ్య ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా పనిచేయాలని డీఆర్‌డిఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బాలూనాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సెర్ప్ రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్య ప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై బుధవారం అవగాహన కల్పించారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి చేతులమీదుగా గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమాఖ్య ప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు కావలసిన సాంకేతిక శిక్షణను ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఇస్తున్నట్లు తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ లబ్ధిదారులకు సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ నిచ్చి నైపుణ్యాలు పెంచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సునీత, నారాయణ, మండలసమాఖ్య అధ్యక్షురాలు జలగం ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల్లో పొరపాట్లను సరిదిద్దుకోవాలి



సోషల్ ఆడిట్ చేస్తున్న అధికారులు

రాజుపాలెం: రికార్డులలో వచ్చిన చిన్నచిన్న తేడాలను సరిదిద్దుకోవాలని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదికను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందరి కూలీలకు ఉన్న ఉపాధి కార్డుకు ఆధార్‌ను అను సంధానం చేయాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రతీ కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలి తెలిపారు. ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళీ మాట్లాడుతూ సోషల్ ఆడిట్లో గుర్తించిన చిన్నచిన్న పొరపాట్లు భవిషత్లో పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పీ లక్ష్మణరావు మాట్లాడుతూ 2020-21 , 2021-22కు ఆర్థిక ఏడాదికి గాను మండలంలో రూ. 16.27 కోట్లు విలువ గల పనులు జరిగినట్లు తెలిపారు. అన్ని శాఖల్లో కలుపుకుని పనులు జరిగినట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో మస్టర్లు, చిన్నచిన్న పొరపాట్లు దొర్లడం వలన రూ. 38వేలు రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్సు అధికారి విజయలక్ష్మీ, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఏపీడీ కె.రఘు, ఏపీవో చెవుల వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు



కంకణాలపల్లిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సంక్రాంతి ముగ్గులపోటీల్లో రంగవల్లులు వేస్తున్న మహిళలు

ముప్పాళ్ళ: సత్తెనపల్లి మండలంలో పాటుగా ముప్పాళ్ళ మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు బుధవారం జరిగాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు మహిళలు ఆసక్తి చూపారు. సత్తెనపల్లి మండలంలోని దూళిపాళ్ళ, రెంటపాళ్ళ, కంకణాలపల్లి గ్రామాల్లో జరిగిన ముగ్గుల పోటీలను సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాయపాటిపురుషోత్తమరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, జెడ్పీటీసీ నాగమల్లేశ్వరి, ఎంపీపీ జైబూన్‌బి లు పర్యవేక్షించారు. ముప్పాళ్ళ మండలంలోని మాదల, నార్నెపాడు, గోళ్ళపాడు గ్రామాల్లో జరిగిన ముగ్గుల పోటీలను వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్ రామలింగారెడ్డి, రెండెద్దులవెంకటేశ్వరరెడ్డి లు పర్యవేక్షించారు. గ్రామస్థాయిలో జరిగిన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందించారు.

నకరికల్లు: మండలంలోని కండ్లకుంట గ్రామంలో సంక్రాంతి ముగ్గులపోటీలు సంబరంలా జరిగాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గులపోటీల్లో పాల్గొనేందుకు మహిళలు ఎంతో ఆసక్తి కనబరిచారు. పెద్దసంఖ్యలో మహిళలు పోటీల్లో పాల్గొని రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. న్యాయనిర్ణేతలు గ్రామస్థాయి విజేతలను ఎంపిక చేసి మండలస్థాయి పోటీలకు పేర్లు నమోదు చేశారు. కార్యక్రమంలో కంఠమనేని కోటేశ్వరరావు, కంఠమనేని చందు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

ముప్పాళ్ళ: గ్రామాల్లో జరిగే రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు కూడా రీ సర్వే బృందం సభ్యులకు సహకరించాలన్నారు. భూయజమానులు వారి వద్ద నున్న ఆధారాలను సర్వే అధికారులకు అందించాలన్నారు. సచివాలయం ద్వారా అందే అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్‌లక్ష్మీప్రసాదు, ఆయా గ్రామాల వీఆర్వోలు, గ్రామసర్వేయర్‌లు పాల్గొన్నారు.